# నెర  జాణ

సంపుటము 2 | ఆగష్టు 1937 | సంచిక 11


## సానులలో పతివ్రతలున్నారా?


దావ్తాబాదా గోపాలకృష్ణారావు, బి. ఎ.


"లేరనేవారు కొందరు ఉన్నారనేవారుకొందరు" ఈ సందేహం ఎట్లాతీరాలి"

అసల్ నేకం, కంమె అసల్ అనేసా మిత సాహెబులు చెబుతూవుంటె చిన్నప్పుడు వినేవాణ్ణి. కంమె అసల్ సానుల్లోపతివ్రతలు టారా అని సందేహంనన్ను చాలాకాలం వేధించింది. మీకుకూడా యీసంశయంవున్నదా? సావధానంగావినండి నర్సారావుపేటలో జగన్నాథంపతులు మెజిస్ట్రేటుగుమాస్తా ఏదో సర్కారుసొమ్ము హరించుటచే క్రిమినల్ ఛార్జి రాబడి పోలీసులాకపులోవున్నాడు. కేసువిచారణజరిగింది. రేపు తీర్పుచెప్పుతారు. సెంట్రలు జైలుచూస్తాండంటున్నారు-ఆరాయింత్రం పంతులికి సబుజైలులో వుండగా శిరస్తాదారు కబురంపాడు రు 400 తెచ్చుకుంటె జైలుతప్పుతుందని పెళ్ళానికి కబురెట్టాడు జైలుకు వెళ్ళేవాడు వెళ్ళనేవెళ్ళుతాడు-మళ్ళీ యింటికి వస్తాడో రాడో-తీరడానికి వుండవద్దా ఆనాలుగు గుల్లలుయిస్తే అన్నాడు పెళ్ళాము అత్తగారుకూడాను-ఈపంతులుగారు చంద్రముఖిఅనే భోగందాన్ని దగ్గర తీశాడు. అది పతులినేనమ్ముకుని వుండేది-అది యీసంగతివిని శిరస్తాదారువద్దకు వచ్చి తన మెళ్ళోవున్న బంగారుకంటె కాసులపేరుయిచ్చి పంతుల్ని రక్షించమని కాళ్ళవేళ్ళపడి బ్రతిమాలింది-మరుసటిరోజున జగన్నాధంపంతులు నిర్దోషియని విడుదలచేయబడి తనవుద్యోగంలో తాను ప్రవేశించాడు పెళ్ళాంముఖం చూడడం మానేశాడు. చంద్రముఖే తనపాలిటి లక్ష్మిఅని పూజించాడు.

కొంతకాలం కు ప్రమోషనుగాను జగన్నాధంపంతులు జిల్లాకోర్టు శిరస్తాదారు అయినాడు తెలివితేటలుగల సుబ్బం ఆఫీసులలో లంచా

లంజకు తప్పు లేదు. ధనం సంపాదించిన వాడే ఘనుడు - లంచాలమీద లంచాలువచ్చి పడిపోతున్నాయి పంతులచేతిలో 'ఎంచలేక చంద్రముఖి చేతులు కందిపోతున్నాయి - జడ్జిపంతులెంత చెప్పితే అంత తిమ్మినిబ్రమ్మిచేయడానికి పంతుల్నే చెప్పాలి. కొండవీటిసీమ యితేనంటె గడ గడ వణకాలి సీమపంతులు పేరుచెప్పితే పులిమేక ఒకరేవున నీరుత్రాగేవి. అర్జనలో ఎంత జగిపిపట్టో త్యాగంలో అంత వుదారంగలవాడు మనపంతులు, చంద్రముఖి, మంచిస్వభావము కలది. దైవబ్రాహ్మణభక్తికలది మంచిదక్కని చుక్క. అప్పుడు తినకున్న కంటె కానులు పేరు పంతులగారికు త్యాగం చేసినది. ఇప్పుడు నిలువెల్ల బంగారమై పోయింది ఏడువారాలసొమ్ము తన బంధువులకు యిండ్లుకట్టించింది-దానాలకు ధర్మాలకు మితిలేదు. పంతులుకూడా పరోపకార బుద్ధికలవాడు దైవభక్తి కలవాడు ఇట్లువచ్చిన సొమ్ము అట్లుఖర్చైపోతున్నది. బిడ్డలు లేరు ఎవరుతిన్న ఈచేత్తోసంపాదించడం ఆచేత్తోఖర్చుపెట్టడం-ప్రతిపూటా జగన్నాధం పంతులుగారి సత్రంలు-చెరువులు-బావులకు లెక్కలేదు గుళ్లు గోపరాలు కట్టించడం అంటె పంతులకేం చంద్రముఖికేం చాలాసర్దా-దేశకాలగుళ్ళు కట్టించారు ఉత్సవాలు చేయించారు. ఎంగనివాళ్ళు చంద్రముఖి పంతులి పెళ్ళామని అనుకునేవారు. ఇంత అయిశ్వర్యంలో యింత హోదాబాలో వున్నప్పటికి చంద్రముఖికి గర్వమన్నమాట లేదు. బీదలను చూస్తే సంహించలేదు. అడగనివాడేలోపంగాని అడిగితే నాస్తిఅన్నమాట లేదు. పంతులు పెళ్ళాం పేరుకలపెట్టకపోయినా తానుస్వయంగా సొమ్ము పంపి ఆమెపోషణకు తగినయేర్పాటులు చేసేది పిల్లలకైయిద్దరిని కలపాలని సాధించి పంతులొప్పుకు కాడు.

ఇట్లుండగా చంద్రముఖి జబ్బుపడి మంచమెక్కినది బ్రతకదని వైద్యులు నిరాశులైనారు. పంతులువచ్చి ఎదుటనిలుచుని కళ్ళవెంట నీళ్లు కార్చుచు నీకోరిక చెప్పమన్నాడు-అన్నికోరికలు తీరినవి-దైవసాన్నిధ్యము కావలెను. నాపేరు శాశ్వతంగా దేవాలయములలో యుండాలి. నా మరణానంతరము నాదేహము హీనజాతులనంటనివ్వక బ్రాహ్మణులచే మోయించవలెను.

సరేనన్నాడు-త్వరలోకలసి కొందువన్నాడు. వెంటనే శవానికి ఏడువారములసొమ్ము అలంకరించాడు. మోసుకొనిపోయి దహనంచేసిన బ్రాహ్మణులదే యీసొమ్ముఅన్నాడు. నలుగురు కాదు పదిమంది పండితోత్తములు వేదంచదివిన బ్రాహ్మణులు నడుంకట్టివాహకులైరి. కరగిన వెండి బంగారమునకై వారే సంచయనంకూడాచేసి జలగడుగల వాళ్లతోను పనిలేకుండా బూడిద సహితం మిగలనివ్వక మూటగట్టుక పోయినారు ఇప్పటికీచంద్రముఖి కొండవీటిలో దేవాలయములలో జగజ్జ్యోతి వెలిగించు బంగారంపూత విగ్రహములై కనుపించుచున్నది.

చంద్రముఖిని లంజందురా పతివ్రతయందురా సానిగాపుట్టింది పతివ్రతయైప్రబలింది సానిలలో పతివ్రతలున్నారనుకుండి.